అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, మహాదేవపురం గ్రామ సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 1వ అంతస్తులోని 970 చ.అంల విస్తీర్ణం గల భూమి నందు ఫ్లాట్ నెం.102 యొక్క యావత్తు ఆస్తినకు **ఐటమ్ నెం.1: ఫ్లాట్ నెం.102 యొక్క కార్పెట్ ఏరియా-789 చ.అంలకు హద్దులు :** ఉత్తరం : 4 అంల ఉమ్మడి వరండా, తూర్పు : ఫ్లాట్ నెం.103, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాట్ నెం.101. **ఐటమ్ నెం.2: (అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా గల మొత్తం స్థలం 400 చ.గ.లకు హద్దులు :** ఉత్తరం : 18 అంల వెడల్పు రోడ్డు, తూర్పు : ప్లాట్ నెం.14, దక్షిణం : గర్భమనేని సుబ్బారావు గారి స్థలం పడమర : 18 అంల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.7,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.70,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

12) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి,** డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా **2) శ్రీమతి గొర్రెపాటి అరుణకుమారి, భర్త: శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి,** డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా
బకాయి మొత్తం : **తేది.31.12.2023 నాటికి రూ.28,61,544/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై ఒక్క వేల ఐదు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, మహాదేవపురం పంచాయితీ సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 2వ అంతస్తులోని 970 చ.అంల విస్తీర్ణం గల ఫ్లాట్ నెం.201, కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావత్తు ఆస్తినకు **హద్దులు :** తూర్పు : ఫ్లాట్ నెం.202, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం: 3 అంల వెడల్పు ఉమ్మడి వరండా, పడమర : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.6,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.60,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.6,000/-

(మిగతా IIవ పేజీలో)

స్వేచ్ఛగా ఎదగనిద్దాం

- మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం
- ముగిసిన పిల్లల పండుగ బాలోత్సవం



చిన్నారులు తయారు చేసిన మట్టి బొమ్మ

ఒంగోలు టౌన్: పిల్లలను చదువుల పేరుతో బంధించకుండా స్వేచ్ఛగా ఎదగనిద్దామని, అప్పుడు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి వస్తాయని శాసనమండలి మాజీ ఎమ్మెల్యే విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక పీవీఆర్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన పిల్లల పండుగ ప్రకాశం బాలోత్సవం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు దేశానికి అత్యంత విలువైన సంపదలాంటి వారని, సరైన మార్గంలో వారిని ఎదగనిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. పిల్లల్లో శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రశ్నించేతత్వం కలిగిన పిల్లలు భవిష్యత్తు రాణిస్తారని మంగమ్మ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏవీ పుల్లారావు చెప్పారు. మన విద్యావిధానంలో పెను మార్పులు రావాల్సిన అవసరం ఉందని అమరావతి బాలోత్సవాల నిర్వాహకులు డీవీ రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రేడ్‌లు, ర్యాంకులు విద్యార్థుల ప్రతిభకు కొలమానం కాదని ఆనంద్ గ్రానైట్ అధినేత కోదండపాణి చెప్పారు. బాలోత్సవాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎక్కువగా భాగస్వామ్యం చేసి ప్రోత్సహించాలని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక సూచించారు. రెండు రోజుల పాటు జరిగిన ప్రకాశం బాలోత్సవాలు ఘనంగా ముగిశాయి. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది పిల్లలు ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలతో అలరించారు. మట్టి బొమ్మలు చేసి ఔరా అనిపించారు. మాతృభాష తెలుగుతో పాటుగా ఇంగ్లిషు, ఉర్దూ భాషల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. పద్యభావాలను విడమర్చి చెప్పడం, అడిగిన వెంటనే ఇంగ్లిషు పదాలకు స్పెల్లింగులను చెప్పడంలో ఉపాధ్యాయుల మెప్పు పొందారు. జానపద, శాస్త్రీయ నృత్యాలతో కనువిందు చేశారు. రెట్టించిన ఉత్సాహంతో దేశభక్తి గీతాలు పాడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు కె.సుబ్రహ్మణ్యం, ఓ.వీరారెడ్డి, అబ్దుల్ హై, తిరుపతయ్య, నరసింహారావు, దామా శ్రీనివాసరావు, కేఎఫ్ బాబు, ఉమామహేశ్వరి, వినోద్, లక్ష్మీనారాయణ, యువీ రామరాజు పాల్గొన్నారు.



శాస్త్రీయ నృత్యం చేస్తున్న చిన్నారి



బాలోత్సవం ముగింపు సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బాల సుబ్రహ్మణ్యం



ఉత్సాహంగా కోలాటం ఆడుతున్న విద్యార్థినులు



సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యార్థినులు

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు

- శానంపూడి గ్రామానికి చెందిన 5 కుటుంబాల చేరిక
- పార్టీ కండువాలు కప్పిన మంత్రి సురేష్



సింగరాయకొండ మండలం పాకలలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పిన మంత్రి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): టీడీపీకి చెందిన శానంపూడి గ్రామానికి చెందిన 5 కుటుంబాలు శనివారం వైఎస్సార్ సీపీలోకి చేరాయి. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో పాకలలో జరిగిన కార్యక్రమంలో శానంపూడి ఎస్సీ కాలనీకి చెందిన తగరం తిరుపాలు, రావినూతల కొండయ్యతో పాటు 5 కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో టీడీపీ వారిని ఎమ్మెల్యే స్వామి టీడీపీలో చేర్చుకుంటూ వైఎస్సార్ సీపీ వారిని చేర్చుకున్నట్లు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలతో మైండ్‌గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. వాస్తవానికి శుక్రవారం శానంపూడి గ్రామం ఎస్సీ కాలనీ నుంచి 45 కుటుంబాలు వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలో చేరినట్లు ప్రచారం చేసుకున్నారని వాస్తవానికి వారిలో 5 కుటుంబాలు తప్ప మిగిలిన వారంతా టీడీపీ వారేనని ఆరోపించారు. మిగిలిన వైఎస్సార్ సీపీకి చెందిన 5 కుటుంబాల వారిని ప్రలోభపెట్టి పార్టీలోకి చేర్చుకుంటున్నారని తరువాత వారు తప్పు తెలుసుకుని వైఎస్సార్ పీపీలో చేరారని ఆయన వివరించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైఎస్సార్ సీపీ బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో కొండపి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, గోళ్లమూడి సుందరరామి రెడ్డి, మసనం వెంకట్రావు, సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, ఆదిపోగు కొండయ్య, మాదాల శంకర్, మాదాల నారాయణ, పంతగాని నరసింహారావు, ఆదిపోగు చిన్నా, రావినూతల అంకయ్య, ఎన్. బాలయ్య, బల్లెకూర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నరశింహస్వామి ధర్మప్రచార శోభాయాత్ర

- శోభాయాత్ర ప్రారంభించిన మంత్రి సురేష్



స్వామి వారి శోభాయాత్ర రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): పాత సింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీ నరశింహస్వామి దేవస్థానంలో శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభివృద్ధి పనులు, గోశాల గురించి మంత్రి సురేష్‌కు ఆలయ కమిటీ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో పీ కృష్ణవేణి వివరించారు. శనివారం నుంచి 10 రోజుల పాటు గ్రామాల్లో జరిగే శ్రీ వరాహ లక్ష్మీనరశింహ స్వామి ధర్మ ప్రచార శోభాయాత్ర ప్రారంభం సందర్భంగా మంత్రి సురేష్ స్వామి వారి ఉత్సవ విగ్రహాల పల్లకి మోసి స్వయంగా శోభాయాత్ర రథంలో ఉత్సవ విగ్రహాలను ఉంచారు. తరువాత జెండా ఊపి శోభాయాత్ర ప్రారంభించారు. ఈఓ కృష్ణవేణి మాట్లాడుతూ 10 రోజుల పాటు ప్రతి గ్రామంలో శోభాయాత్ర జరుగుతుందని, సాయంత్రం స్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను అర్చకులు ఆలయ సాంప్రదాయంతో ఆశీర్వచనాలు చేశారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రావూరి ప్రభావతి, ఎంపీటీసీ ఝాన్సీ, ఆలయ కమిటీ సభ్యులు ఆదిపోగు మాలకొండయ్య, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, మసనం వెంకట్రావు, మట్టా సుబ్బారావు, స్వాములు, చుక్కా కిరణ్‌కుమార్, హనుమంతరావు, సుదర్శి వెంకట్రావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున



మల్లవరంలో గ్రామస్తులు, నాయకులతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: జగనన్నే మళ్లీ సీఎం అని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున అన్నారు. శనివారం మద్దిపాడు మండలంలోని మల్లవరం గ్రామంలో నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేని చంద్రబాబు.. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి అమిత్ షా కాళ్లపై పడ్డారని విమర్శించారు. గతంలో బీజేపీని తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు కాళ్లు పట్టుకుని బతిమాలుకుంటున్నారని, ఎన్ని సీట్లు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. సొంతంగా పోటీ చేయలేని పరిస్థితి టీడీపీలో నెలకొందని ఎద్దేవా చేశారు. అయినా ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. టీడీపీ మునిగిపోయే నావ అని, దానిలో ఉన్నవారు మేలుకుని బయటకు వెళ్లిపోతే వారికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని, లేకపోతే రాజకీయంగా సమాధి అవుతారని స్పష్టం చేశారు. గత ఎన్నికలలో కేవలం 23 సీట్లకు పరిమితమైన టీడీపీ.. రాబోయే ఎన్నికలలో అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నా ఒక్క డిజిట్‌కు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 అంటుంటే.. రాజకీయ ప్రత్యర్థులు బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా టీడీపీ భూస్థాపితం కావడం తథ్యమని ఆయన అన్నారు. ప్రజలు మంచి చేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటారని, ఎవరు మేలు చేస్తారో వారికి బాగా తెలుసని అన్నారు. మీ కుటుంబాలలో మేలు జరిగిందంటేనే నాకు ఓటు వేయండని అడిగిన దమ్మున్న ముఖ్యమంత్రి మన జగనన్న అన్నారు. ప్రజల సంక్షేమం కాంక్షించే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని నెలకొల్పుదామని మంత్రి మేరుగు పిలుపునిచ్చారు. తనను సంతనూతలపాడు ఇన్‌చార్జిగా నియమించారని, ఈ ప్రాంతానికి కొత్త కావడం వలన నాయకులు, ప్రజలతో పరిచయం చేసుకోవడానికి వచ్చానని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాను తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. ముందుగా మల్లవరం గ్రామం ఎస్సీకాలనీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, సీనియర్ నాయకులు గుడ్డపాతల రవి, పూనాటి అప్పారావు, పిట్టల ఆంజనేయులు, కృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మూసా రావూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ నారా విజయలక్ష్మి ఎంపీటీసీలు పల్లకి పద్మకుమారి, పైనం ప్రభాకర్, సర్పంచ్‌లు రామాంజనేయులు, అన్వేష్, గ్రామ సర్పంచ్ నారా సుబ్బారెడ్డి, సింగయ్య, హరిబాబు, జయమ్మ, పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వాస్తవాలు దాచి..ప్రభుత్వంపై విషం చిమ్మి..

- ఉద్యోగం రాక ఆత్మహత్య అంటూ..
- మతిస్థిమితం లేని దివ్యాంగురాలి ఆత్మహత్యను ప్రభుత్వానికి ఆపాదించేలా ఈనాడు రాతలు



పోకూరి కుసుమ (30)

జరుగుమల్లి: పచ్చ పత్రిక ఈనాడు ఏ చిన్న సంఘటన జరిగినా ప్రభుత్వానికి ఆపాదిస్తూ అసత్య కథనాలు వండి వార్చడం పరిపాటైంది. వాస్తవాలను కప్పిబుచ్చుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విషం చిమ్ముతూ వ్యతిరేక వార్తలను ప్రచురించడం నిత్యకృత్యంగా మారింది. అందుకు ప్రకాశం జిల్లాలో మతిస్థిమితం లేని ఓ యువతి శుక్రవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటే ఉద్యోగం రాలేదన్న వేదనతో ఆత్మహత్య చేసుకుందంటూ ప్రధాన సంచికలో వార్తను ప్రచురించడం నిదర్శనంగా నిలుస్తోంది. ఈనాడు వచ్చిన వార్తను చూసి ఆమె కుటుంబ సభ్యులు సైతం అవాక్కయ్యారు. ఈ విషయమై మృతురాలు పోకూరి కుసుమ (30) తండ్రి రామయ్య, ఆమె బాబాయి బ్రహ్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ''మా అమ్మాయికి నాలుగేళ్ల నుంచి మతిస్థిమితం బాగా లేదు. ఇప్పటికి నాలుగు సార్లు ఇంటిలో నుంచి వెళ్లిపోయింది. గతంలో ఒకసారి సింగరాయకొండ రైల్వే స్టేషనులో ఆత్మహత్యా ప్రయత్నం చేయబోయింది. అక్కడ ఉన్న రైల్వే పోలీసులు స్పందించి మాకు సమాచారం ఇవ్వడంతో మేము వెళ్లి మా అమ్మాయిని తీసుకొచ్చాం. గతంలో ఒక సారి ఇంట్లో నుంచి 10 రోజులు ఎక్కడికో వెళ్లి తిరిగి వచ్చిందని కుసుమ బాబాయి బ్రహ్మయ్య తెలిపారు. కుసుమ మానసిక పరిస్థితి బాగా లేదని.. అంతే తప్ప మా అమ్మాయి ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకోలేదని కుసుమ తల్లిదండ్రులు తెలిపారు. ఉద్యోగం రాక మనస్థాపంతో ఆత్మహత్య జరిగింది కాదని.. మతిస్థిమితం సరిగా లేక ఆత్మహత్యకు ప్రయత్నించిందన్నారు. ప్రతి రోజు చర్చికి వెళ్తుందని.. ఈ రోజు కూడా చర్చికి వెళ్లిందనే అనుకున్నామని.. అందుకే పట్టించుకోలేదని కుసుమ తండ్రి రామయ్య తెలిపారు.

దేశానికే ఆదర్శంగా గ్రామ సచివాలయ వ్యవస్థ

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- తర్లుపాడులో రూ.2.06 కోట్లు, మీర్జపేటలో రూ.1 కోటి విలువైన పనులకు ప్రారంభోత్సవాలు



తర్లుపాడులో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

తర్లుపాడు: గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మాగాంధీ ఆశయాలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సాధించారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని తర్లుపాడులో రూ.2.06 కోట్లు, మీర్జపేటలో కోటి రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటరు, సీసీ రోడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంకు, ఆర్‌ఓ ప్లాంట్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పాలన మరింత చేరువైందన్నారు. గ్రామాల్లో నెలకొన్న ఏ సమస్యనైనా పరిష్కరించేందుకు సచివాలయాలు కేరాఫ్ అడ్రస్‌లుగా మారాయన్నారు. అవినీతి రహిత పారదర్శక పాలన గ్రామ సచివాలయాల ద్వారా పేదలకు అందుతోందన్నారు. ఇంతటి అద్భుతమైన వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు సేవచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మీర్జపేట సచివాలయ భవనాల స్థలదాతలు కొండా చిన్నవెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సన్మానించి అభినందించారు. ముందుగా మీర్జపేట నాయకులు సర్పంచ్ మీరయ్య, రామిరెడ్డి, ఎంపీటీసీ పార్వతీ రమేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారి, పార్టీ బీసీ నాయకులు శేషయ్య, సీనియర్ నాయకులు వెలుగొండారెడ్డి, కాశయ్య తదితరులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తర్లుపాడు చేరుకుని నూతన గ్రామ సచివాలయం, ఆర్‌ఓ ప్లాంటు, సీసీ రోడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంకు, ఆర్‌బీకే, నాయుడుపల్లిలోని సీసీరోడ్డును ప్రారంభించారు. స్థానిక నాయకులు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, నాయకులు ఎబినేజర్, ప్రభాకర్, నాయుడుపల్లి నాయకులు గాలి పెద్ద వెంకటరెడ్డి, మందటి మల్లిఖార్జునరెడ్డి, భవనం మహేశ్వరరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, ఇన్‌చార్జి ఎంపీడీవో, ఇన్‌చార్జి ఈఓఆర్‌డీ బాలకృష్ణ, పీఆర్‌ఎఈ శ్రీనివాసరెడ్డి, సచివాలయం ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ముఖ్యమంత్రి సీఎం జగన్

- మహిళా సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట
- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్



చెక్కులు అందజేస్తున్న దద్దాల నారాయణ యాదవ్, వైఎం ప్రసాద్‌రెడ్డి తదితరులు

కనిగిరి రూరల్: మహిళల ఆర్థిక, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పొదుపు మహిళలకు నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళా అభివృద్ధికి, సాధికారతకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. పాదయాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూర శాతం అమలు చేసి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ నిలిచారని కొనియాడారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించి, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని కోరారు.

అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన టీడీపీ నేత చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల జిమ్మిక్కులు చేస్తున్నాడని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఘాటుగా విమర్శించారు. టీడీపీ పాలనలో దోచుకో.. దాచుకో.. పంచుకో తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌లు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. చంద్రబాబువి అన్ని ఎన్నిక జిమ్మిక్కు మాటలని.. వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తున్నట్లు పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు పాలనలో మహిళా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని తీవ్రంగా దుయ్యబట్టారు. మీకు, మీ కుటుంబానికి తన పాలనలో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని కోరుతున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కడే నన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కనిగిరిలో దద్దాల నారాయణను ఆశీర్వదించి, జగనన్నను మరలా సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. మోహన్‌రెడ్డి, మాట్లాడుతూ మనమంతా సమష్టిగా పనిచేసి త్వరలో జరగబోయే ఎన్నికల్లో మనలో ఒకడు.. అందరి వాడు అయిన డాక్టర్ దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు వైకేపీ ఏసీ కత్తి కళ్యాణ్, కమిషనర్ డానియల్ జోసఫ్, సిద్దారెడ్డి, మెప్మా టీఎంసీ రఘు, నాయకులు కటికల వెంకటరత్నం, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, శ్రీహరిరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ చేతుల మీదుగా వైఎస్సార్ ఆసరా పథకం నాలుగో విడత రుణమాఫీ చెక్కులను, పట్టణంలోని మెప్మా కింద 516 గ్రూపులకు రూ. 4.49 కోట్లు చెక్కులను, రూరల్ మండలంలోని వైకేపీ కింద 662 గ్రూపులకు రూ. 4.22 కోట్ల చెక్కులను అందజేశారు. తదనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సభలో పొదుపు మహిళా గ్రూపుల సభ్యులు థ్యాంకు సీఎం సార్ అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెప్మా ఐబీ జి. కల్పన, ఎల్. హెచ్‌ఎస్ జయకుమార్, డీఆర్‌పీ జగదీష్, వైస్ చైర్మన్ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆర్. మాణిక్యరావు, మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, దాసరి పద్మ, పసుపులేటి దీప, ఎస్‌కే ఖాజా, దేవరాజ్, పెన్నా ఏడుకొండలు, షఫీ, నక్కా రామకృష్ణా, జి. అబ్రహం లింకన్, మీరావలి, మన్సూర్, దాదిరెడ్డి మాలకొండా రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య యాదవ్, మాలీ యాదవ్, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, పి. కోటమ్మ, మూలే గోవిందారెడ్డి, నాగేంద్రారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మహేంద్రారెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరక్టర్లు, జేసీఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు సచివాలయ భవన ప్రారంభోత్సవం

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు పంచాయితీ అలగాయపాలెంలో ఆదివారం గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించనున్నట్లు ఎంపీపీ వాయల మస్తానమ్మ తెలిపారు. ఉదయం 8.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

నేడు ఇంటిగ్రేటెడ్ సచివాలయ సముదాయం ప్రారంభం

టంగుటూరు: మండలంలోని అనంతవరంలో ఇంటిగ్రేడ్ సచివాలయ సముదాయం ఆదివారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు శనివారం తెలిపారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభిస్తారన్నారు. అలాగే మంత్రి సురేష్ మధ్యాహ్నం 2 గంటలకు సూరారెడ్డిపాలెంలోని జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక

పామూరు: ఎస్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నిక స్థానిక వివేకా కళాశాలలో శనివారం తుమ్మా వెంకటేశ్వరరెడ్డి, జి.నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా యం.హరనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.మల్లికార్జున, గౌరవాధ్యక్షునిగా వి.జయరామిరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా ఎస్.లక్ష్మిరెడ్డి, మహిళా కార్యదర్శిగా యస్.నీరజ, జిల్లా కౌన్సిలర్స్‌గా బి.వెంగళరెడ్డి, వై.రామచంద్రారెడ్డి, ఎస్.సుజాత, బోడా వెంకటేశ్వర్లు, జి.సుధాకర్‌రావు, డి.మాలకొండారెడ్డి, మైనారిటీ కన్వీనర్‌గా షేక్.ఖాదర్‌బాషాలను ఎన్నుకున్నారు.

తహసీల్దార్‌గా భవానీశంకర్


సింగరాయకొండ తహసీల్దార్ భవానీశంకర్

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ తహసీల్దార్‌గా భవానిశంకర్ శనివారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన మద్దిపాడు మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జె.ప్రసాదరావు నెల్లూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు. తహసీల్దార్ భవానీశంకర్ పాకలలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, వీఆర్‌ఓ సీతారామయ్య, వీఆర్‌ఓ సాల్మన్ పాల్గొన్నారు.

మాలకొండ శనివారం ఆదాయం రూ.6,45,196

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసిన శ్రీ మాల్యాద్రి ఎ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.6,45,196 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.20,840, తలనీలాలు రూ.23,925, ప్రత్యేక దర్శనం రూ.1,60,500, లడ్డుప్రసాదాలు రూ.1,64,430, అన్నదానం రూ.2,24,501, రూమ్‌అద్దెలు రూ.22,200.. ఇలా వివిధ విరాళాలు కలిపి రూ.6,45,196 వచ్చినట్లు ఆయన తెలిపారు.

ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఆధునిక వైద్య సేవలు


ఎడ్లూరపాడులో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ మల్లిఖార్జున

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఆధునిక వైద్య సేవలు అందుతున్నాయని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మల్లిఖార్జున అన్నారు. మండల పరిధిలోని ఎడ్లూరపాడులో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వైద్య శిబిరంలో 53 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని అంగనువాడీ కేంద్రంలోని చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం అందించాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. ఏఎన్‌ఎం బొడ్డు సువర్ణలత, ఎంఎల్‌హెచ్‌పీ నాగమణి, ఆశలు పాల్గొన్నారు.

ఆర్టీసీ నూతన సర్వీసు ప్రారంభం

కంభం: కంభం నుంచి సంగోపేట, రామాపురం, సత్యవోలు గ్రామాల మీదుగా గిద్దలూరుకు ఆర్టీసీ నూతన సర్వీసును శనివారం కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ బస్సు ఉదయం 8 గంటలకు కంభం బస్టాండ్ నుంచి బయల్దేరుతుందని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, బోగోలు సర్పంచ్ చేగిరెడ్డి పోతిరెడ్డి, కదం శ్రీను, బాషు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులు మార్చుకోవాలి

- ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి
- ఉలవపాడులో మామిడి రైతుల సమావేశం.
- పాల్గొన్న ఎమ్మెల్యే మానుగుంట


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట

ఉలవపాడు: ప్రకృతికి అనుగుణంగా మామిడి రైతులు వ్యవసాయ పద్ధతులు మార్చుకోవాలని ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాజుపాలెం మామిడి కలెక్షన్ సెంటర్‌లో శనివారం ఏర్పాటుచేసిన మామిడి రైతుల అవగాహనాకార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రస్తుతం మామిడి ఆలస్యంగా వచ్చే పరిస్థితి ఉందని, ఈ ఏడాది పూతలు కూడా తక్కువగా వచ్చాయని, రైతులు సూచనలు పాటించాలన్నారు. పగలు, రాత్రి ఉష్ణోగ్రతల మధ్య తేడాల కారణంగా పూతలు తక్కువగా వచ్చాయన్నారు. కోతలు ఆలస్యంగా కోయడం వల్ల కూడా ఈ ప్రాంతంలో పూతలు ఆలస్యంగా వస్తున్నాయని తెలిపారు. రైతులు మామిడి కోతలను త్వరగా ముగించాలని తెలిపారు. కేవలం నీటి తడిని మాత్రమే ఇప్పుడు రైతులు ఇవ్వాలని తెలియచేశారు. పూత రావడానికి ఎలాంటి మందులు లేవని ఆయన తెలిపారు. పురుగు మందుల వాడకం కూడా తగ్గించాలని సూచించారు. పురుగుల నివారణకు జిగురుఅట్టలు వాడాలన్నారు. లో ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు శాస్త్రీయ దృక్పథం జోడించి రైతులకు ఆదాయం చేకూరేలా చేయాలన్నారు. నర్సరీలపై కూడా నియంత్రణ ఉండాలని తెలిపారు. నాణ్యమైన మొక్కలు అందించేలా చూడాలన్నారు. వాతావరణంలో మార్పులకు అనుగుణంగా పరిష్కార మార్గాలు చూపాలన్నారు. మామిడిపై ఆశించిన ఆదాయం రావడం లేదన్నారు. బయట నుంచి మామిడి కాయలను తీసుకుని వచ్చి జాతీయరహదారిపై విక్రయించి ఉలవపాడు బ్రాండ్‌ను చెడకొడుతున్నారని, దాన్ని నియంత్రించాలని తెలియచేశారు. ఇలా నియంత్రిస్తే ఉలవపాడు బ్రాండ్‌కు జీవం పోసినవారవుతారని అన్నారు. మామిడి రైతాంగం ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేలా శాస్త్రవేత్తలు, అధికారులు పనిచేయాలన్నారు. జిల్లా ఉద్యానశాఖాధికారి సుబ్బారెడ్డి, ఉద్యాన శాఖాధికారి బ్రహ్మసాయి తోపాటు సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

కందుకూరు రూరల్: నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంయుక్తంగా కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జాబ్‌మేళాను ప్రారంభించి మాట్లాడారు. జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రామాయపట్నం పోర్టు దగ్గర 250 ఎకరాల స్థలంలో ఇండోస్కోప్ కంపెనీ వారు మార్చి నుంచి ప్రారంభిస్తారని, అందులో సుమారు 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే శక్తి ఉందన్నారు. ఆ సంస్థలో ఇప్పటికే 750 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణ కూడా ప్రారంభించారన్నారు. జాబ్‌మేళాలో 14 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. 271 మంది హాజరు కాగా 117 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.మస్తానయ్య తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు ఎస్‌కే.రియాజుద్దీన్, కె.చంద్రశేఖర్, సి.విజయ్ వినీల్‌కుమార్, ఏపీఎస్ఎస్‌డీసీ ఏఓ డీవీఎస్.చంద్రశేఖర్, టీపీఓ కె.సుబ్బారెడ్డి, ఓఎస్.రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ప్యానల్ చోరీ


కందులూరులో చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్సై నాగేశ్వరరావు

టంగుటూరు: కందులూరు గ్రామానికి చెందిన శ్రీను అనే రైతు తన పోలంలో సోలార్ ప్యానల్ చోరీ గుర్తైందని రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు శనివారం తెలిపారు. రైతు శ్రీను కొంత కాలం క్రితం సోలార్ ప్యానల్ అమర్చుకుని బోరు వినియోగించుకుంటున్నాడు. అయితే శుక్రవారం రాత్రి దొంగలించారు. విలువ రూ. 20 వేలు ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా టీఆర్ఆర్ వార్షిక వేడుకలు


నృత్యాలు వేస్తున్న విద్యార్థినులు

కందుకూరు రూరల్: స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 29వ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు విలువలు నేర్పించేది నీతి నిజాయితీని నిలబెట్టేది కళాశాల ఆవరణలోనే అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన నలదలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మాధవరావు మాట్లాడుతూ నిజ జీవితం వాస్తవ పరిస్థితులు తెలుసుకోవడానికి విద్యార్థులు వారి ఆలోచన విధానాన్ని మార్చుకోవాలన్నారు. సామాజిక స్పృహను కలిగి ఉండాలని, సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించి మన బాధ్యతలను గుర్తించాలన్నారు. చెన్నుపాడు హెచ్ఎం వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ ఈ కళాశాల ఎంతో మంది విద్యార్థులను ఉన్నత భవిష్యత్‌ను అందించిందన్నారు. చదువుకు పేదరికం అడ్డురాదన్నారు. వార్షికోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు బొప్పరాజు వెంకటకాశీరత్నం,శిరీష, ఉష, సీతారావమ్మ, శివకుమారి, చుండూరి బాబురావు, హజరత్, నరసింహారావు, రాజశేఖర్, కేథరిన్, ఛాముండేశ్వరి, భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు

బంద్‌ను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు మౌలాలి

పామూరు: కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌లో శనివారం బంద్‌కు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్‌లకు ఊడిగం చేస్తూ రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని దుయ్యబట్టారు. మాల్యాద్రి, అల్లాబక్షు, మహదేవయ్య, సుబ్బారావు, ప్రభాకర్, వెంకటరెడ్డి, నరసింహారావు, పేరం రఘునాథరెడ్డి పలువురు పాల్గొన్నారు. నాగమణి, ఆశలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

మార్కాపురం: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఆర్టీసీ సిబ్బందితో మార్కాపురంలో ర్యాలీ నిర్వహించారు

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి


మొగిలిచర్లలో వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ

లింగసముద్రం: మండలంలోని రైతులు తప్పనిసరిగా వేసిన పంటను ఈ క్రాప్ నమోదు చేయించుకుని ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయాధికారి టి.అబ్రహాంలింకన్ అన్నారు. మండలంలోని మొగిలిచర్లలో రైతులు వేసిన వరి పంటను పరిశీలించారు. వరిలో కాండం తొలిచే పురుగు ఉన్నట్లు గుర్తించి రైతులకు మందులు పిచికారీపై తగు సూచనలు చేశారు. మండలంలో శనగ పంట 225 ఎకరాలు, మినుము 213 ఎకరాలు, పొగాకు 2042 ఎకరాలు, మిరప 462 ఎకరాలు, వరి 629 ఎకరాలు ఈ క్రాప్ చేయడం చేశామన్నారు. మండలంలో ఇంకా ఎవరైనా రైతులు ఈ క్రాప్ చేసుకోకుంటే రైతుభరోసా కేంద్రాల వద్దకు వెళ్లి వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈక్రాప్ నమోదు చేయించుకుని ఈకేవైసి చేయించుకోవాలన్నారు. వీఏఏ టి.దీప, రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం సీజ్

దర్శి (కురిచేడు): అక్రమంగా పల్నాడు జిల్లాకు రేషన్ బియ్యం తరలిస్తున్నారని ప్రకాశం జిల్లా విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఏఎస్పీ బి.భవాని శ్రీహర్షకు అందిన సమాచారం మేరకు అధికారులు రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని శనివారం సీజ్ చేశారు. ఏఎస్పీ భవాని శ్రీహర్ష ఆదేశాల మేరకు అధికారులు మండలంలోని కొత్తరెడ్డిపాలెం పోలేరమ్మ గుడి వద్ద టాటా ఇంట్రా వాహనంలో తరలిస్తున్న 81 బస్తాల బియ్యం, వాహనాన్ని సీజ్ చేశారు. తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసుస్టేషన్‌లో అప్పగించారు. తనిఖీల్లో సివిల్ సప్లయి ఈడీటీ అశోక్ కుమార్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ రాఘవరావు, ఎస్సై నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి


గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి మారుతీరావు

గుడ్లూరు: గర్భిణులు పోషకల విలువలు ఉన్న ఆహారం తీసుకుంటే పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని వైద్యాధికారి మారుతీరావు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద 30 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు ప్రతి నెల వైద్యశాలకు వచ్చి ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల కాన్పులు సురక్షితంగా చేసుకోవచ్చాన్నారు. వైద్యశాలల్లోనే కాన్పులు చేయించుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు పండ్లు అందజేసి భోజన వసతిని కల్పించారు. సీహెచ్ఓ భాస్కర్‌రావు, పీహెచ్ఎన్‌లు వరలక్ష్మి, సారమ్మ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేషనల్ అథ్లెటిక్స్ మీట్‌కు గురుకుల విద్యార్థులు

యర్రగొండపాలెం: స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అవకాశం కలిగింది. ఆర్.శివకుమార్ నాయక్, బి.రామస్వామి నాయక్, బి.తేజా నాయక్ అండర్ 16 విభాగంలో అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని వారి కోచ్ డి.రాజు నాయక్ శనివారం తెలిపారు. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పి.సలాం ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ దయాకర్, పీడీ బ్రహ్మనాయక్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవం శ్రేయస్కరం


గర్భిణులకు సూచనలు చేస్తున్న వైద్యాధికారి సురేఖ

దర్శి (కురిచేడు): గర్భిణులకు ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవం శ్రేయస్కరమని మండలంలోని చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సురేఖ సూచించారు. ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం 32 మంది మహిళలకు 15 రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. సుగర్, బరువు, ఎత్తు, హిమోగ్లోబిన్ పరీక్షలు, బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష, మూత్ర పరీక్ష, ఎల్ఎఫ్‌టీ పరీక్ష, ఆర్ఎఫ్‌టీ పరీక్షలు చేశారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు ఐరన్ సూక్రోజ్ ఇంజెక్షన్ ఇచ్చారు. ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం జరిగితే తల్లీబిడ్డను క్షేమంగా కాపాడగలమన్నారు. సీహెచ్ఓ దయమని, ల్యాబ్ టెక్నీషియన్ వసంతకుమార్, సుభాషిణి, హెచ్ఈఓ శ్రీనివాసరావు, హెచ్‌వీ రత్తమ్మ, స్టాఫ్‌నర్సు పుల్లరావు, ఉషారాణి, సుభాషిణి పాల్గొన్నారు.

ఆస్తి విషయంలో ఘర్షణ

మార్కాపురం రూరల్: మండలంలోని నాగులవరం గ్రామంలో అన్నదమ్ముల మధ్య ఆస్తి కోసం తోడికోడళ్లు ఘర్షణ పడిన సంఘటన జరిగినట్లు రూరల్ ఎస్సై వెంకటేశ్వర నాయక్ శనివారం తెలిపారు. తమ్మిశెట్టి వెంకటరమణ, తమ్మిశెట్టి మల్లీశ్వరుల మధ్య ఆస్తి విషయంలో ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా శనివారం ఉదయం పోలీసుస్టేషన్ వద్ద నిందితులను అరెస్టు చేయాలంటూ ధర్నాకు దిగారు. ఎస్సైలు వెంకటేశ్వర నాయక్, రెహమాన్‌లు ధర్నా చేస్తున్న వారికి న్యాయం చేస్తామని తెలిపారు.


ప్లేట్ల తయారీ యూనిట్ మిషన్‌ను ప్రారంభిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, చైర్మన్ గఫార్

మహిళా ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: మహిళా స్వశక్తితో ఎదిగి ఆర్థికాభివృద్ధి చెందాలన్నదే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి యూనిట్‌కు రూ.2 లక్షలతో మంజూరైన ప్లేట్ల తయారీ కేంద్రాన్ని శనివారం దద్దాల నారాయణ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి పథకంలో మహిళలకే అత్యధి ప్రాధాన్యన్యాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇస్తున్నట్లు చెప్పారు. మహిళలు ప్రభుత్వ పథకాలను, రాయితీలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కౌన్సిలర్లు దాసరి మురళీ, చింతంశ్రీను పులి శ్రీనివాసులరెడ్డి, పెన్నా ఏడుకొండలు, పులి విజయలక్ష్మి, మార్తల వెంకటేశ్వరరెడ్డి, సంగటి మహేంద్రా, నన్నేసా, మున్సూర్, రాము, కమిషనర్ డానియల్ జోసఫ్, డీఆర్‌డీఏ అధికారులు జి.కల్పన, ఎస్ జయకుమార్, డీఆర్‌పీ జగదీష్, మెప్మా టీఎంసీ రఘు, యూనిట్ లబ్ధిదారురాలు ఎస్‌కే బీబీ జాన్, సీవోలు సురత్న, దీప్తి, పట్టణ అధ్యక్షురాలు పి మాలతి, రాధమ్మ, కోశాధికారి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం


డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కులు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి దద్దాల

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ

పీసీపల్లి: మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ అన్నారు. మండల కేంద్రంలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. మహిళల డ్వాక్రా రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేశారన్నారు. మీ కుటుంబానికి మేలు జరిగితే ఓటు వేయండని అడిగే దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాల రూపంలో లక్షల కోట్ల రూపాయలను నేరుగా లబ్ధిదారుల జమ చేశారని కొనియాడారు. సాధారణ నాయకుడినైన నాకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితం కాలం రుణపడి ఉంటానని తెలిపారు. తొలుత పీసీపల్లి ఎంపీపీ అత్యాల జపన్య భారీ మేళతాళాలు, బాణసంచాలతో ఊరేగింపుగా వచ్చి స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని 600 గ్రూపులకు మంజూరైన రూ. 3.40 కోట్ల డ్వాక్రా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, కనిగిరి పీసీపల్లి, వెలిగండ్ల జెడ్పీటీసీలు మడతల కస్తూరెడ్డి, పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, గుంటగాని తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు తాళ్లూరి మరియమ్మ, రాజశేఖర్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, మండల సర్పంచ్‌ల అధ్యక్షుడు పరిమి వెంకటరావు, ఎంపీటీసీ గుంటగాని భాస్కర్, పోలు జయరాంరెడ్డి, ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, డబ్బుగొట్టు నాగ్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ


ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న దృశ్యం

కందుకూరు: ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు సిఫార్సులతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వలేటివారిపాలెం మండల వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు తురకా సురేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు వాకా రాజారెడ్డిల చేతుల మీదుగా శనివారం లబ్ధిదారులకు అందజేశారు. వీరిలో కందుకూరు మండలంలోని మదనగోపాలపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి శివకుమార్‌రెడ్డి కుమార్తె రిషిత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. దీనికి గాను రూ.2 లక్షలు మంజూరయ్యాయి. అలాగే దొండపాడు గ్రామానికి చెందిన గుండాల గోపాల్‌రెడ్డి కుమార్తె గాయత్రి చికిత్స నిమిత్తం రూ.2.50లక్షలు, వలేటివారిపాలెం మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన పూల మాలకొండయ్య కిడ్నీ వ్యాధి చికిత్స కోసం రూ.లక్ష, నేకునాంపురం గ్రామానికి చెందిన కొల్లూరి మల్లికార్జునరావు చికిత్సకు సంబంధించి రూ.75,000 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

వర్మీ కంపోస్టుపై శిక్షణ



వర్మీ కంపోస్టుపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

టంగుటూరు: పేస్ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపు నాలుగో రోజున కారుమంచి, మల్లవరప్పాడు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో వర్మీ కంపోస్టుపై శిక్షణ శనివారం నిర్వహించారు. వర్మీకంపోస్టును ప్రతి ఒక్కరూ తమ ఇంటి ప్రహరీలోనే ఏర్పాటు చేసుకోవాలి, రసాయనాల వలన కలిగే నష్టాలు వివరించి, సేంద్రియ ఎరువుల వాడకం దాని ఉపయోగాలు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ శ్రీధర్, ప్రిన్సిపాల్ మూర్తి, డీన్ వీరాంజనేయులు, రాంబాబు, గనేష, దుర్గాప్రసాదు, మల్లికార్జున, సురేషుబాబు, పృధ్వీకృష్ణ పాల్గొన్నారు.